వాస్తవాలు పలుకు DD9 వార్త
TGTEL/26/A2635
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 06 | సంచిక: 123 | 12-09-2026 | శనివారం | పేజీలు: 10 | వెల: 3/-




## టైర్ 2 నగరాలకూ ఐటీ సంస్థలు

### రెండేళ్లలో లక్ష ఉద్యోగాలు

- టైర్-2 నగరాలపై దృష్టి
- ఐటీ టవర్లపై సమీక్ష
- *ాలిక వసతులపై ఆలోచన
- ఈ ఏడాది 65 జీసీసీలు
- 85 శాతం స్థలాలు భర్తీ
- రెండేళ్లలో లక్ష ఉద్యోగాలు
- కొత్త జీసీసీ పాలసీ
- డేటా సెంటర్లకు భారీ పెట్టుబడులు
- రూ.70 వేల కోట్ల పెట్టుబడులు
- ఏఐతో తగ్గిన ఉపాధి అవకాశాలు




## బ్రిక్స్ సదస్సుకు ఢిల్లీ ముస్తాబు

- ప్రపంచ సంక్షేమంపై చర్చలు: మోదీ
- బ్రిక్స్ సదస్సుకు దిల్లీ సిద్ధం
- అతిథుల రాక ప్రారంభం
- ప్రపంచ నేతల పర్యటన
- సానుకూల చర్చలపై మోదీ
- ప్రపంచ సంక్షేమమే లక్ష్యం
- పలు అంశాలపై అర్థవంతమైన చర్చ
- సద్గుణవంతులతో కలిసి పనిచేయాలి
- దుర్గుణాలకు దూరంగా ఉండాలి
- నేడు ద్వైపాక్షిక చర్చలు
- శని, ఆదివారాల్లో శిఖరాగ్ర సదస్సు

## ఉగ్రవాదం ఎన్నో ప్రాణాలను బలిగొంటున్నది

- 9/11 దాడులకు పాతికేళ్లు.. మృతులకు మోదీ నివాళి
- అమెరికాలో జరిగిన భయానక ఉగ్రదాడులకు నేటితో 25 ఏళ్లు
- దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధాని నివాళి
- సీమాంతర ఉగ్రవాదంపై భారత్ దశాబ్దాలుగా పోరాడుతోందని వెల్లడి
- మారుతున్న ఉగ్రవాద ముప్పపై ప్రధాని ఆందోళన
- ఉగ్రవాదంపై ప్రపంచ పోరాటానికి భారత్ మద్దతు
- 9/11 మెమోరియల్ మ్యూజియం సందర్శన నాటి చిత్రాలు షేర్
- 90కి పైగా దేశాలకు చెందిన దాదాపు 3,000 మంది మృతి
- బాధిత కుటుంబాలకు ఐరాస ప్రగాఢ సానుభూతి

2

## AMR గ్రూప్‌పై ఈడీ సోదాలు..?

- హైదరాబాద్‌లో AMR ప్రాంగణాల్లో ఈడీ తనిఖీలు
- కోల్‌కతా కేసుతో సోదాలకు లింకులు
- మేబ్యాక్, ఫెరారీ, లంబోర్గిని సహా 11 కార్లు
- 2022లోనూ AMRపై ఈడీ సోదాలు




..వివరాలు 10లో




# తూంకుంటలో కస్టోడియన్ భూముల ఆక్రమణ...!

**హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్న అక్రమార్కులు...!**

- కోర్టు కేసులు, స్టేలు పెండింగ్‌లో ఉండగానే యథేచ్ఛగా అక్రమ షెడ్ల నిర్మాణాలు...!
- తహశీల్దార్, కలెక్టర్, జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదుల వెల్లువ...!
- కస్టోడియన్ భూములను కాపాడాల్సిన అధికారుల జాడెక్కడ...!
- అటువైపు కన్నెత్తి చూడని రెవెన్యూ యంత్రాంగం...!
- అధికార పార్టీకి చెందిన నాయకుల ఒత్తిళ్లతోనే వెనకడుగు వేస్తున్న అధికారులు ...!
- జిల్లా కలెక్టర్ స్పందిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయంటున్న స్థానికులు...!

# మాపై దాడి చేశారు



- మానవహక్కులను కూడా ఉల్లంఘించారు
- జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు
- ఢిల్లీలో విజయభారతిని కలిసిన మహిళా ఎమ్మెల్యేలు
- అసెంబ్లీ వద్ద అవమానించారని ఆరోపణ
- జుట్టు పట్టుకుని లాగారని సబిత ఆరోపణ
- ఎమ్మెల్యేలను తోసేశారని వ్యాఖ్య
- పలువురికి గాయాలయ్యాయని వెల్లడి
- జగదీశ్‌రెడ్డికి ఆరోగ్య సమస్యలు
- మూడు రోజులుగా ఫిర్యాదులు చేస్తున్నామని వెల్లడి
- డీజీపీ కార్యాలయంలోనూ ఫిర్యాదు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**న్యూఢిల్లీ, (డీడీ9 వార్త):** అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా వ్యవహరించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు దిల్లీలో జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతిని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ వద్ద తమకు జరిగిన అవమానం తీవ్రంగా బాధించిందని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహిళా ఎమ్మెల్యేల జుట్టు పట్టుకుని లాగుతూ అరాచకం సృష్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇదంతా కుట్రలో భాగంగానే జరిగిందని తమకు అర్థమవుతోందన్నారు.మహిళా ఎమ్మెల్యేలను మిగతా 2 లో..

### భూకుంభకోణం బయట పెట్టినందుకే

# ఆ మంత్రి బర్తరఫ్

- కాంగ్రెస్‌పై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు
- సామాన్యుల ఆస్తులు చిక్కుకున్నాయన్న వ్యాఖ్య
- సీఎం, మంత్రిపై భూదోపిడీ ఆరోపణలు
- 22ఏ భూములపై కీలక వ్యాఖ్యలు
- కోటి 16 లక్షల ఎకరాలకు చేరిందన్న కేటీఆర్
- కొండా సురేఖపై విమర్శలు
- భూ వివాదంతోనే బర్తరఫ్ చేశారని ఆరోపణ
- ఫ్యూచర్ సిటీపై భూదందా ఆరోపణ
- కొంగర్ కలాన్‌లో 100 ఎకరాలపై కన్నేశారని వ్యాఖ్య
- మూసీ పేరుతో భారీ స్కామ్‌కు తెరలేపుతున్నారని ఆరోపణ



**హైదరాబాద్, (డీడీ9 వార్త):** కేసీఆర్ పాలనలో ప్రజల సంపద పెరిగితే.. కాంగ్రెస్ పాలనలో సామాన్యుల ఆస్తులు ఆ పార్టీ కబంధహస్తాల్లో చిక్కుకున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గాంధీల పాలనలో గజానికో గజదొంగ తయారయ్యారని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూదోపిడీకి మిగతా 2లో..

### ఆయుధాల చోరీ కేసులో

# కీలక పరిణామం

- మద్రాస్ రెజిమెంట్ ఆయుధాలు స్వాధీనం
- ఆయుధాల చోరీ కేసులో పురోగతి
- చోరీకి గురైన ఆయుధాలు స్వాధీనం
- మ్యాగజైన్స్, బుల్లెట్స్ లభ్యం
- బైనాక్యులర్ కూడా స్వాధీనం
- విశ్రాంత ఆర్మీ అధికారి అదుపులో
- మరో ఇద్దరిని విచారిస్తున్న పోలీసులు
- మహబూబ్‌నగర్‌లో ఆయుధాల గుర్తింపు
- టాస్క్‌ఫోర్స్ ఆపరేషన్‌తో వెలుగులోకి
- ఎన్ఐఏ, ఆర్మీ ఇంటెలిజెన్స్ దర్యాప్తు
- అధికారిక వివరాలపై ఉత్కంఠ

**హైదరాబాద్, (డీడీ9 వార్త):** సికింద్రాబాద్ బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో జరిగిన ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. చోరీకి గురైన ఆయుధాలు, మ్యాగజైన్స్, బుల్లెట్స్, బైనాక్యులర్‌ను మిగతా 2లో..



# అనలాగ్ పన్నీర్‌పై నిషేధం

- ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా కీలక నిర్ణయం
- అనలాగ్, నాన్ డెయిరీ, ఆర్టిఫిషియల్ పనీర్‌పై నిషేధం
- తయారీ నుంచి విక్రయం వరకు అన్ని దశల్లో ఆంక్షలు
- రాష్ట్రవ్యాప్తంగా నిషేధం అమలు
- సెప్టెంబర్ 10 నుంచి నిర్ణయం అమల్లోకి
- ఏడాది పాటు నిషేధం కొనసాగింపు
- తయారీ, ప్రాసెసింగ్‌పై ఆంక్షలు
- ప్యాకింగ్, నిల్వ, పంపిణీపై నిషేధం
- రవాణా, విక్రయాలపైనా ఆంక్షలు
- FSS Act-2006లోని సెక్షన్ 30(2)(a) కింద ఆదేశాలు



**హైదరాబాద్, (డీడీ9 వార్త):** తెలంగాణ ప్రభుత్వం అనలాగ్, నాన్ డెయిరీ, ఆర్టిఫిషియల్ పనీర్‌పై కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రంలో వీటి తయారీ, ప్రాసెసింగ్, ప్యాకింగ్, నిల్వ, పంపిణీ, రవాణా, విక్రయాలపై ఏడాది పాటు నిషేధం విధించినట్లు టీజీ సేఫ్ వెల్లడించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది.
రాష్ట్రవ్యాప్తంగా ఈ నిషేధం అమల్లో ఉంటుందని టీజీ సేఫ్ పేర్కొంది. సెప్టెంబర్ 10 నుంచి మిగతా 2 లో..

# తూంకుంటలో కస్టోడియన్ భూముల ఆక్రమణ...!



- హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్న అక్రమార్కులు...!
- కోర్టు కేసులు, స్టేలు పెండింగ్‌లో ఉండగానే యథేచ్ఛగా అక్రమ షెడ్ల నిర్మాణాలు...!
- తహశీల్దార్, కలెక్టర్, జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదుల వెల్లువ...!
- కస్టోడియన్ భూములను కాపాడాల్సిన అధికారుల జాడెక్కడ...!
- అటువైపు కన్నెత్తి చూడని రెవెన్యూ యంత్రాంగం...!
- అధికార పార్టీకి చెందిన నాయకుల ఒత్తిళ్లతోనే వెనకడుగు వేస్తున్న అధికారులు ...!
- జిల్లా కలెక్టర్ స్పందిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయంటున్న స్థానికులు...!

**'ఇవాక్యూ (కస్టోడియన్) ప్రాపర్టీ' అంటే ఏమిటి..? చరిత్ర ఏమిటి..?**

1947 దేశ విభజన సమయంలో పాకిస్తాన్ నుండి భారతదేశానికి వచ్చిన శరణార్థులకు పునరావాసం కల్పించడం కోసం భారత ప్రభుత్వం "ది డిస్ప్లేస్డ్ పర్సన్స్ (కాంపెన్సేషన్ అండ్ రిహాబిలిటేషన్) రూల్స్, 1955"ను అమలు చేసింది. ఈ చట్టంలోని రూల్ 19, 19-ఏ ప్రకారం ఉమ్మడి కాందిశీకుల కుటుంబ సభ్యులు పాకిస్తాన్‌లో వదిలిపెట్టి వచ్చిన ఆస్తులకు బదులుగా ఇక్కడ భూములు లేదా ఇతర ఆస్తులను నష్టపరిహారంగా కేటాయించే అవకాశం కల్పించారు. 1947 ఆగస్టు 14 నాటికి ఉన్న కుటుంబ పరిస్థితిని ప్రామాణికంగా తీసుకుని ఈ భూ కేటాయింపులు జరిగేవని రెవెన్యూ రికార్డులను బట్టి స్పష్టమవుతోంది.

ఈ చట్టం ఆధారంగా పాకిస్తాన్ నుంచి విస్థాపితులైన ముమ్మల్ దేవి కన్వర్మల్ లఖ్వానీ, ఆమె కుమారులు ఫాతుమల్ కన్వర్మల్ లఖ్వానీ, విశాందాస్ కన్వర్మల్ లఖ్వానీలు పునరావాస ప్రయోజనాల కింద దరఖాస్తు చేసుకున్నట్లు రెవెన్యూ రికార్డులు తేటతెల్లం చేస్తున్నాయి.






28 ఏప్రిల్ 2026 న హైకోర్టు జారీ చేసిన ఆర్డర్ కాపీ (డబ్ల్యూ. పి. 10196/2026)

**డి.డి. 9 వార్త, బ్యూరో చీఫ్:**













మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, షామీర్‌పేట్ మండలం, తూంకుంట డివిజన్ పరిధిలో ఉన్న సుమారు 24 ఎకరాల 24 గుంటల (సర్వే నంబర్లు 81 నుండి 87) విలువైన కస్టోడియన్ (ఇవాక్యూ) భూముల వ్యవహారం మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దేశ విభజన అనంతరం పాకిస్తాన్ నుంచి వలస వచ్చిన శరణార్థులకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఈ భూములపై ప్రస్తుతం హైకోర్టు, సివిల్, క్రిమినల్ కేసులు కొనసాగుతుండగా, మరోవైపు అక్రమ నిర్మాణాలు, తవ్వకాలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. వందల కోట్ల విలువైన ఇవాక్యూ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించిన రెవెన్యూ అధికారులు, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అటువైపు కన్నెత్తి చూడక పోవడంతో, కొందరు అక్రమార్కులు, కస్టోడియన్ భూములను తమ సొంత జాగీరులా మార్చుకుంటుండటం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. శరణార్థుల పునరావాసం కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఈ భూములపై దశాబ్దాలుగా కొనసాగుతున్న న్యాయపోరాటం ప్రస్తుతం కొత్త మలుపు తిరుగుతోంది. హైకోర్టులో రిట్ పిటిషన్లు, రిట్ అప్పీళ్లు, సివిల్, క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండగానే వివాదాస్పద భూముల్లో రోడ్లు, తవ్వకాలు, నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాక్యూ భూమి వారసుల తరపున జీపీఏ హోల్డర్ పి.రామ్ గోపాల్‌రావు జీహెచ్ఎంసీ కమిషనర్, మేడ్చల్ జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్, పోలీసు అధికారులకు సమగ్ర ఫిర్యాదు పత్రాన్ని సమర్పించడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

**సనద్ మంజూరు, 24 ఎకరాల 24 గుంటల భూమి కేటాయింపు..!**

బొంబాయి రీజినల్ సెటిల్‌మెంట్ కమిషనర్ 1967 ఆగస్టు 11 న తూంకుంట గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 81 నుంచి 87 వరకు ఉన్న 24 ఎకరాల 24 గుంటల భూమిని కేటాయిస్తూ అలాట్‌మెంట్ ఆర్డర్ (హెచ్ వై డి 49/8555) జారీ చేశారు. అనంతరం నాటి మేడ్చల్ తహశీల్దార్ పి. హనుమయ్య 1967 సెప్టెంబర్ 14 న పంచనామా నిర్వహించి భూమిని స్వాధీన పరిచారు. తదనంతరం కేంద్ర పునరావాస శాఖ 1968 జూన్ 22బ్ న సనద్ నెం. హెచ్ వై డి 49/6694/1968 ద్వారా సంపూర్ణ హక్కుల పత్రాన్ని జారీ చేసింది. పునరావాస పథకం కింద భూమి కేటాయింపు జరిగినట్లు పత్రాలను బట్టి స్పష్టమవుతోంది.

**తొలితరం వారసులు ఎవరు..?**

ముమ్మల్ దేవి మరణానంతరం ఆమె కుమారులు ఫాతుమల్ కన్వర్మల్ లఖ్వానీ, విశాందాస్ కన్వర్మల్ లఖ్వానీలు, వారి వారసులు ఈ భూముల ఉమ్మడి హక్కుదారులుగా కొనసాగినట్లు రెవెన్యూ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. అనంతర కాలంలో కుటుంబ వారసత్వ హక్కుల ఆధారంగా తదుపరి తరాలు భూమిపై హక్కులను వినియోగిస్తున్నట్లు సంబంధిత పత్రాల్లో పేర్కొన్నారు.

**సివిల్ కోర్టుల్లోనూ ఇవాక్యూ ప్రాపర్టీ వారసులకే అనుకూల తీర్పులు..**

ఈ భూమిపై టి. రాజయ్య అనే వ్యక్తి దాఖలు చేసిన ఒ .ఎస్ .నెం .100/1968 సివిల్ దావాను నాంపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు 31031973 న కొట్టివేసింది. అనంతరం దాఖలైన ఏ .ఎస్ .నెం. 114/1973 అప్పీలును కూడా సిటీ సివిల్ కోర్టు 24111975న తిరస్కరించినట్లు వారసుల తరఫు పత్రాల్లో పేర్కొన్నారు. దీంతో భూమిపై శరణార్థుల వారసుల హక్కులకు న్యాయపరమైన బలం లభించిందని వారు చెబుతున్నారు.

**ప్రస్తుతం పిటిషనర్లు ఎవరు..?**

తెలంగాణ హైకోర్టులో దాఖలైన డబ్ల్యూ. పి .నెం.10916/2026 లో దివంగత విశాందాస్ కన్వర్మల్ లఖ్వానీ భార్య ఇందిరా బాయి లఖ్వానీ, ఆయన కుమారులు రాజ్‌కుమార్ లఖ్వానీ, అనిల్‌కుమార్ లఖ్వానీ, రాజేష్‌కుమార్ లఖ్వానీలు పిటిషనర్లుగా ఉన్నారు. వీరి తరఫున జీపీఏ హోల్డర్‌గా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి పి. రామ్ గోపాల్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

వారితో పాటు ఎం/ఎస్ సార్గోరాప్ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, దాని ప్రతినిధి పి. శైలజ, జి. విజయ్ రెడ్డి, డాక్టర్ గుండా లక్ష్మారెడ్డి, డాక్టర్ మర్రి సత్యనారాయణ రెడ్డి, దొంతి రెడ్డి కమల, ఎం/ఎస్ బగ్గా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థలు కూడా పిటిషనర్ల జాబితాలో ఉన్నాయి.

**హైకోర్టులో పెండింగ్‌లో కీలక కేసులు..!**

కస్టోడియన్ భూమికి సంబంధించి డబ్ల్యూ. పి నెం.1790/2013, డబ్ల్యూ. పి నెం. 8541/2022, డబ్ల్యూ. పి నెం. 10916/2026 లతో పాటు పలు ఇతర న్యాయపరమైన వివాదాలు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో సి ఆర్ ఎల్ పి .నెం.11216/2024, సి .సి .నెం.1242/2022 వంటి క్రిమినల్ కేసులు కూడా వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నట్లు ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు.

**హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు..**

భూమి స్వాధీనంలో అధికారులు జోక్యం చేసుకుంటున్నారంటూ దాఖలైన డబ్ల్యూ. పి.నెం .10916/2026 పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు 2026 ఏప్రిల్ 28న కీలక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కీసర ఆర్డీవో, షామీర్‌పేట్ తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, పోలీసులు చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించకుండా పిటిషనర్ల స్వాధీనంలో జోక్యం చేసుకోవద్దని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. అదే సమయంలో పిటిషనర్లు కూడా భూమి స్వభావాన్ని, రూపురేఖలను మార్చరాదని స్పష్టం చేసింది.

అలాగే ఈ పిటిషన్‌ను ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న డబ్ల్యూ .పి .నెం .8541/2022 తో కలిపి విచారించాలని హైకోర్టు పేర్కొంది.

**హైకోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్న అక్రమార్కులు..**

ఒకవైపు హైకోర్టు ఉత్తర్వులు, మరోవైపు పలు సివిల్, క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండగానే కొంతమంది వ్యక్తులు సర్వే నంబర్ 81 నుండి 87 వరకు గల పరిసర ప్రాంతాల్లో రోడ్లు వేయడం, గుంతలు తీయడం, లెవెలింగ్ పనులు నిర్వహించడం, నిర్మాణాలు చేపడుతున్నారని జీపీఏ హోల్డర్ పి. రామ్ గోపాల్‌రావు ఆరోపిస్తున్నారు. వివాదం పూర్తిగా పరిష్కారం కాకముందే థర్డ్ పార్టీ హక్కులు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. న్యాయస్థానంలో వివాదాలు నడుస్తున్నప్పటికీ, కబ్జాదారులు ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదని, గౌరవ హైకోర్టు ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలను సైతం అక్రమార్కులు తుంగలో తొక్కుతున్నారని, న్యాయస్థానం పట్ల గానీ, చట్టాల పట్ల గానీ ఎలాంటి భయం లేకుండా భూములను ఆక్రమించుకుంటూ తమ నైజాన్ని చాటుకుంటున్నారని, కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ సాగుతున్న ఈ అక్రమ పర్వంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**కోర్టు కేసులు, స్టేలు పెండింగ్‌లో ఉండగానే యథేచ్ఛగా అక్రమ షెడ్ల నిర్మాణాలు:**

సదరు కస్టోడియన్ భూములకు సంబంధించి కోర్టు కేసులు, స్టేలు పెండింగ్‌లో ఉన్నాయనే కనీస విచక్షణ కూడా లేకుండా కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. వివాదాస్పద స్థలాల్లో రాత్రికి రాత్రే జేసీబీలతో చదును చేస్తూ, యథేచ్ఛగా అక్రమ షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా పనులు జరిపిస్తూ, కోర్టు పరిధిలో ఉన్న భూమిని తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు వేగంగా అడుగులు వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు .

**జాయింట్ ఇన్‌స్పెక్షన్, స్టాప్ వర్క్ ఆర్డర్ల డిమాండ్..!**

జీహెచ్ఎంసీ, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సర్వే నంబర్లు 81 నుంచి 87 వరకు ఉన్న భూములను జీపీఎస్ ఆధారాలతో పరిశీలించాలని, పంచనామా నిర్వహించాలని ఫిర్యాదుదారుడు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. హైకోర్టు ఆదేశాలను సైతం ఉల్లంఘించి యథేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ షెడ్ల నిర్మాణ పనులపై వెంటనే స్టాప్‌వర్క్ ఆర్డర్లు జారీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**కస్టోడియన్ భూములను కాపాడాల్సిన అధికారుల జాడెక్కడ..?**

కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ, కస్టోడియన్ భూములను రక్షించాల్సిన బాధ్యత గల రెవెన్యూ అధికారులు ఎక్కడున్నారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆక్రమణలు జరుగుతున్నాయని కళ్లముందే కనిపిస్తున్నా, రాతపూర్వకంగా ఫిర్యాదులు అందుతున్నా ఏ ఒక్క అధికారి కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడం వెనుక ఉన్న మర్మమేమిటని ప్రజలు నిలదీస్తున్నారు. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణలో అధికారులు చూపిస్తున్న ఉదాసీనత కబ్జాదారులకు మరింత ఊతమిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కస్టోడియన్ భూముల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాల్సిన రెవెన్యూ యంత్రాంగం, తహసీల్దార్ రాజకీయ నాయకుల ఒత్తిళ్లతోనే స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కస్టోడియన్ భూముల ఆక్రమణల సమాచారం ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడానికి కూడా సాహసించడం లేదని, ప్రభుత్వ భూమిని కాపాడటంలో రెవెన్యూ విభాగం పూర్తిగా విఫలమైందని, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు మండిపడుతున్నాయి.

**అధికార పార్టీకి చెందిన నాయకుల ఒత్తిళ్లతోనే వెనకడుగు వేస్తున్న అధికారులు!**

ఈ భూ ఆక్రమణల వెనుక అధికార పార్టీకి చెందిన కొందరు కీలక నేతల హస్తం ఉన్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. సదరు అధికార పార్టీ నాయకుల నుంచి వస్తున్న తీవ్ర రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే అధికారులు వెనకడుగు వేస్తున్నారని, చర్యలు తీసుకోవడానికి భయపడుతున్నారని విశ్వసనీయ సమాచారం. నేతల అండదండలుండటం వల్లే కబ్జాదారులు కోర్టులనూ, చట్టాలనూ లెక్కచేయకుండా షెడ్ల నిర్మాణాలను కొనసాగిస్తున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

**జిల్లా కలెక్టర్ స్పందిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయంటున్న స్థానికులు:**

ఈ కస్టోడియన్ భూముల వ్యవహారంలో స్థానిక తహసీల్దార్ పాత్రపై కూడా పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ, కస్టోడియన్ భూములపై ఆక్రమణలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు అందుతున్నప్పటికీ ఇప్పటి వరకు తీసుకున్న చర్యలేమిటో తహసీల్దార్ స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ (ఇవాక్యూ) భూమిని కాపాడాల్సిన బాధ్యత ఉన్న రెవెన్యూ అధికారులు మౌనం వహిస్తే.. ఆక్రమణదారులకు ఎవరి అండ ఉందనే అనుమానాలు మరింత బలపడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు .

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ నేరుగా జోక్యం చేసుకుని, తహసీల్దార్ స్థాయిలో జరిగిన చర్యలు, అందిన ఫిర్యాదులు, భూమి రికార్డులు, కస్టోడియన్ ఆస్తి వివరాలపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమ ఆక్రమణలు నిర్ధారణ అయితే వెంటనే షెడ్లను కూల్చివేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడంతో పాటు బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తూంకుంట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశిస్తేనే తహసీల్దార్ స్థాయిలో జరిగిన నిర్లక్ష్యం ఏ మేరకు ఉందో, ఈ భూముల వెనుక ఎవరెవరి పాత్ర ఉందో తేట తెల్లమవుతోందని, వాస్తవాలు వెలికి తీయాలని స్థానికులు పేర్కొంటున్నారు.



This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500204. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.